

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 24 నవంబరు 2025 పేజీలు 8


## ఇందిరమ్మ చీరల పంపిణీ

### కార్యక్రమంలో మంత్రి జూపల్లి.



**వీపనగండ్ల సూర్య న్యూస్ :** నవంబర్ 23: కుటుంబంలో ఒక మహిళ విద్యావంతురాలైతే, అది ఆ కుటుంబానికి మాత్రమే కాకుండా, సమాజానికికూడా మేలు చేస్తుందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం వీపనగండ్ల, చిన్నంబావి, పాన్గల్ మండలాకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు వీపనగండ్ల మండలకేంద్రంలో చీరలు, లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను మంత్రి జూపల్లి కృష్ణారావు పంపిణీ చేశారు.భారీ ఎత్తున హాజరైన మహిళలను ఉద్దేశించి మంత్రి జూపల్లి మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. సామాజిక రుగ్మతలు, శారీరక, మానసిక ఆరోగ్యంపై నిర్లక్ష్యం -అవగాహన లేమి, ఆహారపు అలవాట్లు ,అనారోగ్యం- కార్పోరేట్ హస్పిటల్స్ లో ఖరీదైన వైద్యం, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సదుపాయాల,మెరుగైన విద్యా బోధన ఉన్నప్పటికీ కార్పోరేట్ విద్య వైపు మొగ్గు చూపడం, పెండ్లిళ్లు,పేరంటాలు,ఇతర వేడుకలు, హంగులు, అర్భాటాల పేరుతో స్థోమతకు మించి లక్షల్లో ఖర్చులు చేసి అప్పుల పాలు కావడం ఇలా సామాజిక అనుకరణతో ఇళ్లుగుల్ల చేసుకుంటున్నారని దిశానిర్దేశం చేశారు. యవతలో పెడ ధోరణులు, చెడు అలవాట్లకు బానిసలు కావడంతో పాటు అనేక సామాజిక రుగ్మతలు నేటికి కొనసాగటం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటిపై ప్రభాతభేరీ మోగించాల్సిన సమయం ఆసన్నమైందని ఉద్బోధించారు. సామాజిక రుగ్మతలను రూపుమాపి, ప్రజల్లో పరివర్తన తీసుకువచ్చేదిశగా ప్రభుత్వం ప్రభాతభేరి పేరుతో చేపట్టిన కార్యక్రమానికి కవులు, కళాకారులు, రచయితల నుంచి అపూర్వ స్పందన వచ్చిందని, త్వరలోనే ప్రజల్లో చైతన్యం కలిగించేలా రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక కార్యచరణను అమలు చేయబోతున్నామని వివరించారు. ప్రతి రోజూ మహిళలు ఏదో ఒక సమస్య ఎదుర్కొంటూనే ఉన్నారని అన్నారు. సమాజంలో ఓ విప్లవాత్మకమైన మార్పు రావాలని, కచ్చితంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని జీవితంలో అభివృద్ధి చెందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వీపనగండ్ల, పానగల్ ,చిన్నంబాయి, మండలాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు మహిళ సంఘాల అధ్యక్షురాలు, మహిళలు ,భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యత

### - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు సూర్య న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం లో మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన ఆదివారం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా ప్రోత్సహిస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా సామాజికంగా ముందుండాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తూ మహిళా సాధికారతే లక్ష్యంగా పని చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నాటి నుంచి రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ పథకాలలో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నారని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు ఇందిరా మహిళా శక్తి ద్వారా పెట్రోల్ బంకులు క్యాంటిన్లు సోలార్ పవర్ ప్లాంట్ ల నిర్వహణ ఆర్టీసీ బస్సులకు యజమానులు చేయడం వంటి స్వయం ఉపాధి రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో వాల్మీకి కమిటీ హాల్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతోపాటు మండలం లోని మిట్ట సద గోడు గ్రామంలో 63 లక్షల నిధులతో నిర్మించే నూతన ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సంబంధిత అధికారులు ఐకెపి సిబ్బంది వాల్మీకి సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేద్దాం

### - పిఏసీఎస్ చైర్మన్ నర్సింలు



**మద్దూరు సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సోమవారం కొడంగల్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి రానున్నట్లు పి ఎ సి యస్ చైర్మన్ గుల్ల నర్సింహులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మండలంలోని మద్దూరు కొత్తపల్లి మండల నాయకులు, ప్రజలు, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కొడంగల్ లో సీఎం సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మహిళా సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే ఒక్కొక్కటి నెరవేరుస్తున్నం - దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** మహిళ సాధి కారతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు ఆదివారం చిన్న చింతకుంట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన ప్రభుత్వం చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాజీ జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి తో కలిసి పాల్గొని ఎమ్మెల్యే చీరలను పంపిణీ చేశారు సందర్భంగా ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతే లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ, వారి పేరు మీదనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రతి మహిళ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ స్ఫూర్తితో ఉక్కు మహిళగా ఎదగాలని కోరారు. ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తోందని, మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకొనేలా ప్రోత్సహించామన్నారు. ఆర్టీసీలో వెయ్యి బస్సులను మహిళలకు యజమానులను చేశామన్నారు, వడ్డీలేని రుణాలు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ పంప్ ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ లాంటి కార్యక్రమాలను మహిళా సంఘాలకే అప్పగించామన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారీ పెట్టి గౌరవించాలని ఉద్దేశంతో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు, స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీర ఇస్తున్నామని తెలియజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి, చిప్ప చేతికిచ్చిన ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తున్నామన్నారు, అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 500 లకే సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, 500 బోనాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని పేర్కొన్నారు, ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు. గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో చేయలేనిది దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని, చిన్న చింతకుంట మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని, దమగ్నాపూర్ 200 కోట్లతో అంతర్జాతీయ స్థాయి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, 45 కోట్లతో పల్లమరి వద్ద ఏటిసి కాలేజ్ నిర్మించుకోబోతున్నామని, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో 35 కోట్లతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి, 110 కోట్లతో కురుమూర్తి దేవస్థానం వద్ద ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని, త్వరలో పనులు పూర్తవుతాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణను ప్రపంచంతోనే పోటీ పడేలా కార్యచరణ రూపొందించి, ముందుకు సాగుతుందని, ప్రజల అండదండలు,ప్రేమ, ఆశీస్సులు మా ప్రజా ప్రభుత్వం పై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిడి నరసింహారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి ఇంచార్జి ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు డిపిఎంలు రామ్ నాయక్ రామ్మూర్తి ఏపీఎం నాగమణి మండల కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి వెంకటేష్ మహమూద్ జహంగీర్ జాకీర్ శేఖర్ ప్రతాప్ చాకలి అశోక్ జయరాజ్ ఎండి గౌస్ ప్రవీణ్ శ్రావణ్ ఖాజ మైనొద్దీన్ అహ్మద్ సీ సీ లు కురుమన్న రాజేష్ కాజమ్మ ఖతలు నర్సింలు మండల సమాఖ్య ఓబీలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ కార్యాలయంలో శ్రీ సత్య సాయిబాబా శత జయంతి



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** సత్య సాయి బాబా చూపిన సేవ, ధర్మ మార్గం ఎల్లవేళలా అనుసరణీయం అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన శ్రీ సత్య సాయి బాబా శత జయంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మానవ సేవే పరమావదిగా సేవా కార్యక్రమాలు చేపట్టి విశిష్ట స్థానం సంపాదించారని అన్నారు. ప్రేమ, ఆధ్యాత్మిక బోధనలతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని ఆమె అన్నారు .కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జిల్లా పౌర సంబంధాల అధికారి పి.శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ సువర్ణ రాజ్,కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డేపల్లి ఎంపీడీఓ ఆధ్వర్యంలో మహిళా రిజర్వేషన్లపై సమావేశం



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల కేంద్రం శాంతినగర్ పట్టణంలో గల ఎంపీడీవో కార్యాలయం నందు గ్రామపంచాయతీలకు సంబంధించిన వార్డుల యొక్క మహిళల రిజర్వేషన్లను ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశంలో వివిధ పార్టీల మండల అధ్యక్షులు పాల్గొని లక్కీ డిప్ పద్ధతి ప్రకారం గ్రామ పంచాయతీల వార్డుల యొక్కఎస్సీ ఎస్టీ బిసి మహిళా రిజర్వేషన్లను లక్కీ డి పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరిగింది. వడ్డేపల్లి మండల కేంద్రంలో మొత్తం 10 గ్రామ పంచాయతీలకు గాను 94 వార్డులు కలవు ఈ వార్డులలో లక్కిడిప్ పద్ధతి ప్రకారం 41 మహిళా రిజర్వేషన్లు కాగా 53 ఆన్ రిజర్వ్ (జనరల్) కేటగిరీలుగా తేలడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షుడు బోయ నాగరాజు వివిధ పార్టీల మండల అధ్యక్షులు ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ, జూనియర్ అసిస్టెంట్ తిరుపాల్ వివిధ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## హిందీ ఉపాధ్యాయుడికి సేవా పురస్కారం



వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన అక్తర్ పాషా ఆదివారం మైనార్టీ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో, హిందీ భాష వ్యాప్తికి కృషి చేసినందుకు గాను ,హిందీ అధ్యాపక మంచ్ వ్యవస్థాపకులు, అక్తర్ పాషా ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, మైనార్టీ ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అచ్చంపేట మైనర్ బాలికపై అఘాయిత్యం కేసు. అచ్చంపేట పట్టణంలో సంచలనం.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** 17 ఏళ్ల మైనర్ బాలికపై 28 ఏళ్ల యువకుడు బాలికను మోసం చేసి దారుణానికి పాల్పడ్డాడని బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు పోలీసుల కేసు నమోదు చేశారు. అచ్చంపేట ఎస్సై సద్దాం హుస్సేన్ తెలిపిన వివరాలు ప్రకారం అన్ని సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తూ ఘటనపై స్థానికుల ఆందోళన బాలికకు న్యాయం చేయాలని ప్రజల డిమాండ్ ప్రకారం బాలికను మోసం చేసి దారుణానికి పాల్పడ్డా యువకుడు పై ఫోక్సో మరియు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## మలిదశ ఉద్యమ నేత మాలె బాలప్ప కన్నుమూత నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమ శ్రేణులు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పెద్దపొర్ల గ్రామానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ నేత మాలె బాలప్ప (48) కన్నుమూశారు. 2001లో కేసీఆర్ నాయకత్వంలో సాగిన తెలంగాణ ఉద్యమాలలో ఆయన క్రియాశీలక పాత్ర పోషించి, సకల జనులను ఏకం చేయడంలో కీలకంగా వ్యవహరించారు. గత వారం రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్‌తో మహబూబ్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన బాలప్ప. చికిత్స పొందుతూ శనివారం రాత్రి ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మలిదశ ఉద్యమ సమయంలో రైలు రోకో, వంట వార్పు, సకల జనుల సమ్మె, తెలంగాణ ధూంధాం వంటి కార్యక్రమాలలో ఆయన కీలకపాత్ర వహించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో చురుకుగా పనిచేసిన బాలప్ప కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని ఉద్యమ నాయకులు కిష్టయ్య, కృష్ణ మినాన్, పొర్ల కిష్టయ్య, బోయ కథలప్ప, లాటి అంజప్పలు డిమాండ్ చేశారు. ?బాలప్ప మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజుల ఆసి రెడ్డి, అరవింద్ కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పీటీసీ అశోక్ కుమార్ గౌడ్, ఉద్యమ నాయకులు మాల కిష్టయ్య, కృష్ణ మినాన్, పొర్ల కిష్టయ్య, బోయ కథలప్ప, లాటి అంజప్ప, దుర్గప్ప తదితరులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.



# జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలలో తపోవన్ విద్యార్థుల ప్రతిభ



**దేవరకద్ర సూర్య న్యూస్ :** విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రజ్ఞా ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో శిశు స్థాయిలో తపోవన్ పాఠశాలకు చెందిన నిత్యశ్రీ ప్రథమ స్థానంలో బహుమతి సాధించింది. మాధ్యమిక స్థాయిలో తపోవన్ పాఠశాలకు చెందిన రేవంత్ రెడ్డి ప్రథమ స్థానంలో గెలుపొందారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన నిత్య శ్రీ, రేవంత్ రెడ్డి ఈ నెల 30వ తేదీన హైదారాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడం జరిగింది. రాష్ట్రస్థాయి పోటీలకు శిశు, ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత స్థాయిల నుండి నలుగురు విద్యార్థులు జిల్లా నుండి ఎంపికవగా అందులో ఇద్దరు విద్యార్థులు తపోవన్ విద్యార్థులే అవడం పాఠశాలకు గర్వనీయమని ప్రిన్సిపల్ వర్కుటి నిరంజన్ రెడ్డి తెలిపారు. అందుకు గాను విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్ రెడ్డి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, నర్సింహులు, రవి, శ్రీనివాసులు, ఇక్బాల్ పాష, తిరుపతయ్య, కురుమూర్తి, స్వామి, నాగరాజు, అనురాధ, ఉమ, సబీహా, పావని, అనిత, భవాని, స్వప్న, శిరీష, కరిష్మా, మౌనిక, లత, గౌతమి, శ్రావణి పాల్గొన్నారు.

## పాత పద్ధతిలో రిజర్వేషన్లు ఇవ్వడం బీసీలకు తీవ్ర అన్యాయం. అంబేద్కర్ విగ్రహ వద్ద బీసీ సంఘం నాయకుల నిరసన.

**- బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెరుకు మణికంఠ.**



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** పాత పద్ధతిలో రిజర్వేషన్లు ఇవ్వడం బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలలోని పాలమూరు చౌరస్తాలో ఆదివారం బీసీ సంఘాల నాయకులతో కలిసి జీవో నం 46 కాపీలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అందజేస్తూ జీవో కాపీలను దగ్ధం చేశారు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల కోసం ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టి కామారెడ్డిలో డిక్లరేషన్ చేసి మాట తప్పారని మండిపడ్డారు, రేవంత్ రెడ్డి సర్కార్ బీసీలను మరోసారి మోసం చేశారని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా బీసీలందరూ ఏకమై బీసీ రిజర్వేషన్లను, హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు, రిజర్వేషన్లు బిక్ష కాదనీ, ఎవరి దగ్గర అడుక్కునే వస్తువు కాదనీ, రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని అన్నారు, రిజర్వేషన్లు కల్పిస్తేనే బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ ఆర్థిక సామాజికంగా సమాజంలో గౌరవం దక్కుతుందని, బీసీలకు రాజాధికారం లభిస్తుందని పెద్దయ్య యాదవ్ పేర్కొన్నారు. తరతరాలుగా బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని నమ్మించి ఓట్ల కోసం బిసి జాతికి ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెడతామని పెద్ద యాదవ్ అన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ నాయకులను అడుగడుగున అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ, ఊరుకొండ మండల జేఏసీ చైర్మన్ మేకల శ్రీనివాసులు, బిసి జాగృతి జిల్లా అధ్యక్షులు గణేష్, కల్వకుర్తి పట్టణ జేఏసీ నాయకులు కానుగుల జంగయ్య, చందు ముదిరాజ్, రాములు యాదవ్, యాదయ్య గౌడ్, రాజు, తిరుమలేష్, నాగరాజు, బిసి సంఘాల నాయకులు ఉన్నారు.

## తెలకపల్లి లో ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రంలోని ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 58వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, అభిమానులు యు వకులు, ర్యాలీ నిర్వహించి అనంతరం చౌరస్తాలో సమావేశమయ్యారు, ముఖ్య అతిథిగా పాల్గొన్న తోకల విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్రంలో గురుకుల పాఠశాల ల కార్యదర్శిగా పనిచేసిన ఆయన పేద విద్యార్థులు అత్యున్నత స్థాయికి ఎదిగేలా కృషి చేసినట్లు తెలిపారు, రెడ్డపాకుల శివ శంకర్ మాట్లాడుతూ ఆర్ఎస్ తన ఉద్యోగ జీవితాన్ని వదిలి రాజకీయంగా ప్రజల్ని చైతన్యం చేస్తూ పేదరికం తరిమికొట్టి శ్రీమంతులను చేయాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు, అభిమానులు ధర్మరాజు, ఆనంద్, రామస్వామి, భరత్, మల్లేష్, సంపత్ కుమార్, శివ, వీరస్వామి, పరమేశ్వర్, మల్లేష్, ఆంజనేయులు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్య సాయి బాబా జయంతి వేడుకలు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో ఆదివారం పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, సత్యసాయి భక్త బృందం ఆధ్వర్యంలో ర్యాలీ తీసి చౌరస్తాలో చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అంకనంగాపూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘన నివాళి అర్పించారు, భక్తులు రంగయ్య, రాములు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, సాయిబాబు, కుమార, మహిళలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు యస్ ఐ వై. భాగ్యలక్ష్మి రెడ్డి...



**మక్తల్ సూర్య న్యూస్ :** జిల్లా యస్ పి డాక్టర్ వినీత్ ఐ పి యస్ ఆదేశాల మేరకు మక్తల్ మండల కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.ఆదివారం మక్తల్ బస్టాండు ప్రధాన చౌరస్తాలలో మక్తల్ పోలీసులు మహేష్, శ్రీహరి లు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది.అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**వంగూరు సూర్య న్యూస్ :** మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బైండ్ల బాలయ్య ఇటీవల గుండెపోటుతో మరణించాడు. ఆదివారం మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 35 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలయ్య అతి చిన్న వయస్సు నుండి కథలు ఆటపాటలతో అందర్నీ ఉత్సాహ పరిచి అలరించే వాడన్నారు. అట్టి వ్యక్తి నేడు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. బండపల్లి శివకుమార్ శ్రీశైలం వగ్గు నారాయణ బండపల్లి సైదులు కోటయ్య మోహన్ అయినాల రమేష్ బండపల్లి రామస్వామి శివుడు బండపల్లి శివరాములు పరమేష్ మీసాల స్వామి బాలస్వామి జంగయ్య లక్ష్మయ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మానవత్వానికి మారుపేరు సాయిబాబా -ట్రైనీ కలెక్టర్ ప్రణయ్



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** మానవత్వానికి మారుపేరుగా సత్య సాయి బాబా నిలిచా రని ఆయన సేవలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని నారాయణపేట జిల్లా ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ అన్నారు.సత్య సాయిబాబా జయంతి సందర్భంగా శత జయంతి ఉత్సవాలను ఆది వారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ లో అధికారికంగా నిర్వహించారు. ప్రజావాణి హాల్లో భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటానికి ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. సాయిబాబా చేసిన సేవలను కొనియాడారు. జిల్లాలో ఏర్పడిన నీటి ఎద్దడిని తీర్చేందుకు ప్రత్యేక పంపులను ఏర్పాటు చేసి తాగు నీటిని అందించిన మహనీయుడన్నారు. ప్రభుత్వం ఎలాగైతే ఉచిత పథకాలను అందిస్తుందో అలాగే భగవాన్ సత్య సాయిబాబా ట్రస్ట్ ద్వారా ఉచితంగా విద్య వైద్యం ఇతర సేవకార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో ఏవో శ్రీధర్, డి వై ఎస్ ఓ వెంకటేష్ , శివరాజ్, విజయ్ కుమార్ కనిగిరి, మాజీ కౌన్సిలర్ మారుతీ తదితరులు పాల్గొన్నారు.

## మానవులంతా భక్తి మార్గంలో నడవాలి గురు స్వామి మేకల భగవంతు





**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మానవులందరూ భక్తి మార్గంలో నడవాలని, సమస్త జనులు సమానులనే సారాంశాన్ని చాటి చెప్పే బాధ్యత ప్రతి మానవుడిపైనా ఉందని శ్రీశ్రీశ్రీ శబరి పీఠం ఊట్కూర్ సన్నిధానం గురు స్వామి మేకల భగవంతు తెలిపారు.ఆదివారం మండల పరిధిలోని మొగ్దుంపూర్ గ్రామంలో ఏడుగురు భక్తులకు అయ్యప్ప మాలధారణ చేశారు. 41 రోజులపాటు కఠినమైన నియమ నిష్ఠలతో, భక్తి శ్రద్ధలతో అయ్యప్ప దీక్షను ఆచరించి, తమ కుటుంబాలకు మరియు గ్రామానికి మేలు కలగాలనే సంకల్పంతో ఈ మాలధారణ చేస్తున్నారని ఆయన చెప్పారు.ఇదే రోజు మండల కేంద్రంలోని శివాలయంలో గురు స్వామి రఘువీర్ నలుగురికి అయ్యప్ప మాలధారణ చేశారు. మాలధారణ చేసిన భక్తులందరికీ మండల కేంద్రంలోని పాతపేట వీధిలో అయ్యప్ప భక్తుడు బలరాం ఇంటిలో అన్నప్రసాదం వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో గురు స్వాములు శంకర్, తమ్మిరెడ్డి, భానుచందర్, ముద్దం సునీల్, ముద్దం రాము, సందీప్, వెంకటేష్, మోనేష్ గౌడ్, బాలాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గింజ కోంటామనీ గన్ని బ్యాగులు ఇవ్వరా? - జిల్లా జిజేపీ అధ్యక్షులు సత్య యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతి నిధి సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గింజ కొంటామని చెప్పి ఇప్పుడు రైతులకు గన్నీ బ్యాగులు ఇవ్వకుండా ఇబ్బం దులు పెడుతున్నాదని నారా యణపేట జిల్లా బిజెపి ఆధ్యక్షుడు కే.సత్య యాదవ్ ఒక ప్రకటనలో విమర్శించారు. గన్నీ బ్యాగులూ లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారనీ అన్నారు.వరి ధాన్యం కొనేది గిట్టుబాటు ధర ఇచ్చేది కేంద్ర ప్రభుత్వం అని రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తి మాత్రమే నని అన్నారు.కానీ రాష్ట్ర ప్రభుత్వమే మొత్తం ధాన్యం కొంటుందని రైతులకు బోనస్ ఇస్తున్నదని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నా రు.గతంలో ప్రకటించిన బోన స్ కు ఇప్పటికీ దిక్కులేని విమర్శించారు.ఈ సారి కూడా బోనస్ ఇస్తామని చెప్పి రైతు లకు గన్ని బ్యాగులు ఇవ్వకుం డా రైతులు కొనుగోలు కేంద్రా ల్లో విక్రయించకుండ కుట్ర చేస్తున్నదని అన్నారు.గన్ని బ్యాగులు రైతులకు ఇస్తే రైతులు కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తారనీ అప్పుడు బోన స్ ఇవ్వాల్సి వస్తుందని బోగ స్ కొనుగోలు కేంద్రాలు ఏర్పా టు చేశారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి చిత్త శుద్ది ఉంటే రైతులకు సరిపడా గన్ని బ్యాగులు సరఫరా చేసి ప్రతి గింజ కొని బోనస్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశా రు.లేకపోతే రైతులే ఈ ప్రభుత్వానికి బుద్ది చెబుతా రని హెచ్చరించారు.

# రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు



**మక్తల్ సూర్య న్యూస్ :** ఈ నెల 21 న నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా పరిషత్ హై స్కూల్ తుడుకుర్తి లో జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ జిల్లా యస్ జియఫ్ యు/17 ఖో -ఖోజిల్లా పరిషత్ హై స్కూల్ విభాగంలో మండల పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ కర్ని పాఠశాల విద్యార్థినులు యస్. శశిరేఖ, యన్ శివాని లు నారాయణపేట జిల్లా ఖో ఖో జట్టు తరపున పాల్గొని ,ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి.రూప తెలిపారు.ఎంపికైన విద్యార్థినులు శశిరేఖ, శివాని ఈనెల 24 నుండి 26 వరకు జిల్లా పరిషత్ హై స్కూల్ పతంగి, యాదాద్రి భువనగిరి జిల్లా లో జరిగే 69 వ రాష్ట్ర స్థాయి యస్ జియఫ్ ఖోఖో పోటీలలో పాల్గొంటారని బి.రూప సంతోషాన్ని పరుస్తూ తెలిపారు. ఈ బాలికలు ఇద్దరూ గత రెండు సంవత్సరాల నుండి జాతీయస్థాయి ఖో ఖో క్రీడల్లో ప్రతిభ కనపరచారని ఆమె తెలిపారు. పాఠశాల హెచ్ఎం వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఖో ఖో క్రీడలకు ఎంపికైన బాలికలను, నిత్యం విద్యార్థులకు క్రీడల్లో మెరుగైన శిక్షణ ఇస్తున్న, అందుకు కృషిచేసిన పిడి బి.రూపను అభినందించారు. ఎన్ ఐ ఎస్ ఖో ఖో కోచ్ ,ఫిజికల్ డైరెక్టర్ బి.రూప రాష్ట్ర స్థాయి ఖో ఖో టెక్నికల్ అఫీషియల్ గా యాదాద్రి భువనగిరికి ఆటలు ఆడించుటకు తరలి వెళ్లినట్లు పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య గౌడ్ తెలిపారు. రాష్ట్ర స్థాయి ఖో ఖో క్రీడలకు ఎంపికైన బాలికలను ,కోచ్ పిడి, బి.రూపను రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నేతి కృష్ణమూర్తి, అడ్వైజర్ బి.గోపాలం, జిల్లా ప్రధాన కార్యదర్శి విలియం అభినందించారు.

## నేటి 4 కే రన్ ను విజయవంతం చేయండి. - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి



నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ : నారాయణపేట జిల్లా కేంద్రం లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఈ నెల 24న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే సర్దార్ ఏ150 యూనిటీ ఫర్ 4%ఎ% రన్ లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దోకూర్ తిరుపతి రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.ఉదయం9.30 గంటలకు పట్టణంలోని బారం బావి దగ్గర నుండి ప్రారంభం అయ్యి సత్యన్నారాయణ చౌక్ మీదుగా స్టేడియం గ్రౌండ్ లో ముగుస్తుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథితులుగా పాలమూరు ఎంపి.డికె.అరుణ, జిల్లా కలెక్టర్ శిక్తా పట్నాయక్ ,జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ పాల్గొంటారనీ తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ యంత్రాంగం, పాఠశాల కళాశాల విద్యార్థులు జిల్లా లోని యువకులు మేధావులు వివిధ పార్టీల నాయకులు పేద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## కోరికలు తీర్చే... మల్దకల్ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు...





**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. కోరిన కోరికలు తీరుస్తూ భక్తుల కొంగు బంగారంగా వెలుగొందుతున్న స్వామి వారి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతుంది. ఆలయ రథానికి, ఆలయం ముక్క ద్వారానికి రంగులు వేస్తుండంగా, జాతర ప్రాంగణంలో రంగులరట్నాలు, జాయింట్ వీల్స్, మిఠాయి దుకాణాలను వ్యాపారాలు ఏర్పాటు చేస్తున్నారు. **– బ్రహ్మోత్సవాలు కార్యక్రమాలు...** ఈనెల 25 నుంచి వచ్చే డిసెంబర్ ఆరవ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. అందుకోసం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు చేపడుతున్నారు. నవంబర్ 25న స్వస్తి శ్రీ విశ్వ వాసు నామ సం"ర మార్గశిర శు"పంచమి, 2 తేదీన కళ్యాణోత్సవం,3 న తెప్పోత్సవం, గురువారం 4 వ తేదీన రాత్రి 11 గంటలకు రథోత్సవం, మల్దకల్ వెంకన్న దర్శనానికి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి కూడా భక్తులు



పెద్ద సంఖ్యలో తరలి వస్తారు. మల్దకల్ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు గద్వాల ఆర్టీసీ అధికారులు ప్రత్యేకంగా బస్సులను చేయడం జరిగింది. ద్విచక్ర వాహనాలపై ఆటోలు, కారులో, వచ్చే భక్తులు గద్వాల నుంచి 15 కిలోమీటర్ దూరంలో ఉంది.

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్. - ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గారి మార్గదర్శకత్వంలో నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను తేదీ 24సోమవారం ఉదయం 9 గంటల నుండి జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తోంది. ఈ టోర్నమెంట్‌లో జిల్లా పరిధిలోని 12 పోలీస్ స్టేషన్ల నుండి 24 యువకుల జట్లు, అదనంగా పోలీస్, మీడియా, రెవెన్యూ శాఖల ప్రత్యేక టీంలు పాల్గొనడం జరుగుతుంది. ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్లో యువతలో క్రీడాస్ఫూర్తి, శారీరక సౌష్టవం, జట్టు భావన లీడర్షిప్ లక్షణాలు పెంపొందించడంతో పాటు పోలీసు%–%ప్రజల మధ్య సాన్నిహిత్యం మరింత బలపరచడం ఈ టోర్నమెంట్ ప్రధాన లక్ష్యం అని ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. సమాజ అభివృద్ధికి క్రీడలు ఎంతో అవసరమని, యువత అధికంగా క్రీడల్లో పాల్గొంటే చెడు అలవాట్ల నుండి దూరంగా ఉండగలరని ఆయన పేర్కొన్నారు.

## ఎంతో మందికి సేవలు చేసిన సత్యసాయి - ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుకలు



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** మానవ సేవే మాధవ సేవ అని నమ్మి ఎంతో మందికి సేవలు చేసిన సత్యసాయి భగవాన్ సమానుడే అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.ఆదివారం సత్యసాయి 100వ జన్మదినోత్సవం సందర్భంగా ఐ.డి. ఓ.సి ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ సత్యసాయి చిత్ర పటానికి పుష్పాలతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సత్యసాయి చేసిన సేవలు ప్రతి ఒక్కరికి ఒక స్ఫూర్తి దాయకమని అన్నారు.ప్రజా సేవకై ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేక రకాల సేవలు అందించారని గుర్తు చేశారు. అందుకే నేడు సత్యసాయి జయంతిని నేడు ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు.సత్యసాయి చూపిన సన్మార్గంలో నడిచి ప్రతి ఒక్కరు ఇతరుల పట్ల ప్రేమ అభిమానం చూపిస్తూ తగిన సహాయం చేయగలిగితే మానవాళి సుఖసంతోషాలతో ఉంటారనీ సూచించారు.ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, సత్యసాయి జిల్లా కమిటీ కన్వీనర్, సాయిరాం, సాయిరెడ్డి, నరహరి యూత్ కోఆర్డినేటర్, భాగ్యమ్మ మహిళా కోఆర్డినేటర్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మండల గ్రామ పంచాయతీ రిజర్వేషన్లు.



**ఆత్మకూరు/మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల గ్రామపంచాయతీ రిజర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి ఎస్సీ ఎస్టీ బీసీ స్థానాల్లో ఎస్సీ 2 స్థానాలు, బీసీ జనరల్ 2 స్థానాలు, ఆన్ రిజర్వుడు 9 స్థానాలు ప్రకటించబడ్డాయి. ఆరేపల్లి బీసీ (జనరల్), మేడేపల్లి బీసీ (జనరల్), పిన్నంచర్ల ఆన్ రిజర్వుడ్ (జనరల్) బాల కిష్టాపూర్ అన్ రిజర్వ్ (జనరల్) మొట్లంపల్లి అన్ రిజర్వ్ (ఉమెన్) తిప్పడం పల్లి, అన్ రిజర్వుడ్ (ఉమెన్) తూంపల్లి ,అన్ రిజర్వుడ్ (ఉమెన్) గుంటి పల్లి అండ్ రిజర్వుడ్ (జనరల్) కతేపల్లి అండ్ రిజర్వ్ (జనరల్) మోట్లంపల్లి ఆన్ రిజర్వ్ (జనరల్) జూరాల ఎస్సీ (జనరల్) మూలమల్ల అన్ రిజర్వు (జనరల్) దేవరపల్లి బీసీ ( ఉమెన్) రిజర్వేషన్లు వచ్చినట్లు ఎంపీడీవో అధికారులు తెలిపారు.

## ప్రజలు సుఖశాంతులతో జీవించాలి రాష్ట్ర బాలల హక్కుల చైర్మన్ సీతమ్మ



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో ఆదివారం శ్రీ సత్య సాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతమ్మ శ్రీ సత్యసాయి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శ్రీ సత్య సాయి సూచించిన విధంగా అందరిని ప్రేమించు అందరికీ సేవ చేయు సత్యం ధర్మం శాంతి ప్రేమ మరియు అహింస ధర్మాలతో జీవించాలని సూచించారు . ఆశ కోసం కాదు ఆశయాల కోసం జీవించు అని సూచించారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు చైర్మన్ సీతమ్మకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి సభ్యులు సూరంపల్లి రమేష్, కురుమన్న, కిషన్, రఘు ,నాగరాజు ,ముక్తేశ్వర్, నవీన్ ,జగదాభి రెడ్డి, స్వర్ణ సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఆర్ఎస్ఎస్ జన జాగ రణ అభియాన్ ప్రారంభం



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** వ్యక్తి నిర్మాణం ద్వారా సమాజంలో దేశభక్తి ని పెంపొందించడానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జన జాగరణ అభియా న్ ను ఆదివారం నారాయణ పేట జిల్లా కేంద్రంలో ఆర్ఎస్ఎస్ నగర సంఘ చాలక్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి ఆర్వర్యంలో ప్రారంబిం చారు. ఆర్ ఎస్ ఎస్ శతాబ్ది సంవత్సర ఉత్సవాల లో భాగంగా నారాయణ పేట లో స్వయం సేవకులతో కలిసి జన జాగరణ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నారాయణపేట నగరం లో మహంకాళి బస్తి లోని, ప్రతి ఉప బస్తీలో, ప్రతీ హిందూ కుటుంబాన్ని కలిసి సంఘం చేస్తున్న పనిని, సంఘ లక్ష్యా న్ని తెలియజేయుటకు ఒక కరపత్రం, భరతమాత స్టిక్కర్, ఒక పుస్తకంఇంటింటికి అంద జేశారు. మహాకాళి బస్తీలో ఉన్న సంఘ కార్యకర్తలు, వివిధ క్షేత్ర బాధ్యత గలవారు పాల్గొని హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేయుటకు ఇలాంటి జన జాగరణ కార్యక్ర మం చేస్తున్నామని తెలియజేశారు.సమాజంలో పరివర్తన తీసుకురావడానికి ఆర్ఎస్ ఎస్ పంచ పరివర్తన పేరుతో సామాజిక సమరసత, కుటుం బ ప్రభోధన్, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ భావన, పౌర విధులు అనే ఐదు విషయాలను ప్రతి ఒక్కరూ పాటించాలనే సంకల్పంతో దేశం మొత్తంజన జాగరణ అభియాన్ యోజన చేయడం జరిగిందనితెలిపారు.ఈ కార్య క్రమంలోజిల్లా కార్యవాహ మేడం ప్రభాకర్, నగర కార్య వాహ చంద్రకాంత్, బాలము రళి ,కందికొండ రఘు,జుట్టు శ్రీనివాస్, కోన సాయిస్వయం సేవకులు పాల్గొన్నారు.

# జంతు సం'రక్షకుడు..!

## పర్యావరణ ప్రేమికుడు కృష్ణసాగర్

- ఓవైపు విధులు మరో వైపు మూగజీవాల సంరక్షణ
- సాగర్ స్నేక్ సొసైటీ పేరుతో అభాగ్యులకు అండగా..
- సొంత ఖర్చులతో సురక్షిత ప్రాంతాలకు వన్యప్రాణులు
- పాము పడితే మొక్క నాటాలన్న నినాదంతో ముందుకు



సూర్య, వనపర్తి ప్రతినిధి :పర్యావరణ, జంతు సంరక్షకుడు కృష్ణసాగర్, హెూంగార్డుగా పనిచేస్తూనే మూగజీవాలను రక్షిస్తున్నాడు. సాగర్ స్నేక్ సొసైటీ పేరిట కొంతమంది యువకులతో కలిసి మూగజీవాలను కాపాడి తర్వాత సొంత ఖర్చులతో వాటిని సురక్షిత, అటవీ ప్రాంతాలకు తీసుకెళ్లి విడిచిపెడుతున్నాడు. పాము పడితే మొక్కలు నాటాలన్న నినాదంతో ముందుకెళ్తున్నాడు. మతిస్థిమితం లేని అభాగ్యులకు అండగా నిలుస్తున్నాడు.

**ఓవైపు విధులు మరో వైపు మూగజీవాల సంరక్షణ :** సాధారణంగా పోలీసు అంటేనే మనస్సులో ఏదో ఒక తెలియని భయం.అలాంటి విధానాన్ని రూపు



మాపేందుకు తెలంగాణ ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. పోలీసుశాఖలో ఓ చిన్నపాటి హెూంగార్డు ఉద్యోగం చేస్తున్న కృష్ణసాగర్ వనపర్తి జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రంలోకూడా అటు శాఖలో ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నాడు. నిత్యం ట్రాఫిక్ కంట్రోల్‌లో విధులను నిర్వహిస్తూనే మరో వైపు పాములను పట్టుకొని తన సొంత ఖర్చులతో సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటు పర్యావరణ ప్రకృతి పరిరక్షణ, ప్లాస్టిక్ నివారణ దిశగా కృషి చేస్తున్నారు. గతంలో జిల్లా కేంద్రంలోని శ్వేతానగర్‌లో తాళ్లచెరువు అలుగు పొంగిపొర్లుతున్న సమయంలో తన వంతుగా ఎవరూ బయటకు రావద్దంటూ ప్రచారం చేయడంతోపాటు చాలా మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించి ప్రజల మన్ననలు పొందాడు.జిల్లా పరిసర ప్రాంతాల్లో ఎవరి ఇంట్లోనైనా పాము కనిపిస్తే వెంటనే హెూంగార్డు కృష్ణసాగర్‌కు సమాచారాన్ని అందిస్తే క్షణాల్లో అక్కడికి చేరుకొని పామును పట్టుకుంటాడు. దీంతోపాటు ఆ ఇంటి యజమానితో విధిగా మూడేసి మొక్కలను నాటించడం ఆయనకు అలవాటుగా మారింది. అటు మూగజీవాల పరిరక్షణ చేయడంతో పాటు ఇటు పర్యావరణాన్ని రక్షించడం చాలా ఆనందంగా ఉందని హెూంగార్డు కృష్ణ చెబుతున్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజల్లో తన వంతుగా మార్పును తీసుకొచ్చేందుకుగానూ ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తూ అవగాహన కల్పించారు.

**ఆసక్తి ఇలా ..** గత కొన్నేళ్ల కిందట తమకు ఉన్న కొద్దిపాటి పొలంలో తల్లిదండ్రులతోపాటు వ్యవసాయం చేసుకుంటూ జీవనాన్ని కొనసాగించేవాళ్లం. వాళ్లకు మధ్యాహ్నా సమయంలో భోజనం చేసే సమయంలో అక్కడ పరిసర ప్రాంతాల్లో తరచూ పాములు కనబడేవి. అవి ఏమైనా చేస్తాయనే ఉద్దేశంతో పాములను చంపే ప్రయత్నం చేసేవాణ్ని. ఆ క్రమంలోనే నాకు పెద్దపాము కరిచింది. వెంటనే ప్రభుత్వ దవాఖానకు వెళ్లగా అక్కడి డాక్టర్లు ఏ పాము అని గుర్తించకపోవడంతోపాటు యాంటిస్నేక్ వీనమ్ అనే ఇంజెక్షన్‌ను ఇచ్చారు.. ఇంజక్షన్ తీసుకున్న తరువాత ఆ పాము విషపూరితం కాదని తెలిసింది. దీంతో శరీరం మొత్తం రియాక్షన్‌కు గురైంది. వెంటనే విరుగుడు ఇంజెక్షన్ ఇచ్చి 48 గంటలు పర్యవేక్షణలో ఉంచారు. అప్పుడు పాములన్నీ విషపూరితంగా ఉంటాయా లేదా అన్న అనుమానంతో పూర్తి స్థాయిలో విశ్లేషించి పలువురు వైద్యులను, టీవీ చానల్, పత్రికల ద్వారా తెలుసుకొన్నాను. వాటిపై ప్రేమతో ఉంటూ చంపొద్దు, విషపూరితం కాని పాముల వల్ల ఎలాంటి హాని జరుగదని తెలుసుకొని అప్పటి నుంచి ప్రజలకు పాముల్లో విషపూరితం, విషపూరితం కానివి ఏమిటో అవగాహన కల్పిస్తున్నాను. గాయాలైన వన్యప్రాణులకు తన నివాసంలోనే వైద్యాన్ని అందించి గాయం మానిన తరువాత వాటిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నా' అని కృష్ణసాగర్ తెలిపారు.





**7100 పాములు, 31 మొసళ్లు :** కృష్ణసాగర్ ఇప్పటి వరకు వివిధ ప్రాంతాల్లో దాదాపు 7,100 పాములను పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలేశాడు. అలాగే ఊర్లు, పొలాల్లోకి వచ్చిన 31 మొసళ్లను పట్టుకొని కృష్ణానదిలో వదిలేశాడు. పట్టుకునేటప్పుడు గానీ, ఇతరుల చేతుల్లో గానీ పాములు గాయపడితే, వాటిని పశువైద్యుల దగ్గరికి తీసుకెళ్లి ప్రాథమిక చికిత్స చేయిస్తాడు. పంటల సంరక్షణ కోసం రైతులు ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెలకు తగిలి గాయపడిన నెమళ్లు, జింకలను కాపాడి వైద్యం చేయించాడు. కొంత కాలం తన వద్దే ఉంచుకొని వాటికి స్వస్థత చేకూరిన తర్వాత అడవిలో వదిలేశాడు.



## విహెచ్ పి విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలు

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు స్థానిక సరస్వతి శిశు మందిర్ లో ఆదివారం నిర్వహించారు. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి విద్యార్థుల వరకు ఈ పోటీలు నిర్వహించారు. ఒకటవ తరగతి వరకు నిర్వహించిన పోటీలో ప్రథమ మోక్షిత మరాఠీ( ఎస్-ఎస్ మందిర్ అశోక్ నగర్ ), ద్వితీయ తనుశ్రీ, (శ్రీ సాయి హై స్కూల్ ధన్వాడ) పొందింది. అలాగే మద్యమిక స్థాయిలో ప్రథమ పి. నందిత(భారతి స్కూల్ మరికల్), ద్వితీయ నితీష్ రెడ్డి(అక్షర స్కూల్ మక్తల్), ప్రాథమిక స్థాయిలో ప్రథమ ప్రణవ్(నోబెల్ హై స్కూల్ మరికల్) ద్వితీయ శ్రీనిధి(అక్షర స్కూల్ మక్తల్) విద్యార్థిని గెలుపొందింది. అలాగే చివరగా ఉన్నత స్థాయిలో ప్రథమ వై. కృష్ణవేణి (శ్రీవాణి హై స్కూల్ మరికల్), ద్వితీయ స్థానంలో ఈ నరేందర్ (శ్రీ సాయి సరస్వతి ధన్వాడ) నిలిచాడు. ప్రథమ కనపరిచిన వారందరికీ బహుమతుల ప్రధానోత్సవం త్వరలోనే ఉంటుందని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ కనపర్చిన విద్యార్థులు హైదరాబాదులో జరిగే



రాష్ట్రస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలో పాల్గొంటారని తెలిపారు. న్యాయ నిర్ణేతలు గా డాక్టర్ కృష్ణారెడ్డి, మరాఠి వెంకట్ రాములు, దత్తు ఆచార్య, పురుషోత్తం, శ్రీనివాస్ రెడ్డి, ఏ రాములు, దత్తప్ప ఆచార్య లు వ్యవహరించగా కార్యక్రమంలో జిల్లా విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి కన్న శివకుమార్, రామ్మోహన్ రావు, ప్రిన్సిపాల్ శేషమ్మ , కడదాసు ప్రవీణ్ కుమార్, వడ్ల శ్రావణ్ కుమార్, సందీప్, ఉమాదేవి, సంపంగి కృష్ణ, ఆకాష్, చక్రి, తదితరులు పాల్గొన్నారు.

## దుందుభి నదిపై కొనసాగుతున్న కాజువే మరమ్మతులు

**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** ఉప్పునుంతల మండలం మొల్గర – ఉల్పర గ్రామాలను కలుపుతున్న దుందుభి నదిపై ఉన్న కాజువే గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతిని, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గ్రామాల మధ్య ప్రయాణం కష్టసాధ్యం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ సమస్యను గ్రామ ప్రజలు అచ్చంపేట శాసనసభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు డా. చిక్కుడు వంశీకృష్ణకు తెలియజేయగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులు, ఇంజినీరింగ్ విభాగంతో మాట్లాడి కాజువేను ప్రత్యక్షంగా పరిశీలించారు. పనులు అత్యవసరంగా ప్రారంభించాలని ఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాజువే మరమ్మతు పనులు ఈరోజు ముమ్మరంగా ప్రారంభమయ్యాయి. రాబోయే రోజుల్లో రాకపోకలు సజావుగా సాగేందుకు నాణ్యమైన పనులు



చేపట్టాలని సంబంధిత శాఖలు చర్యలు తీసుకుంటున్నాయి. కాజువే పనులు ప్రారంభమైన నేపథ్యంలో మొల్గర, ఉల్పర గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఘన సన్మానం.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** తమిళనాడు రాష్ట్ర ఏఐసీసీ పరిశీలకులు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మూడోసారి ఎన్నికల సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆదివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయకుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ముమ్ముందు మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి పదవి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కె. మూడోసారి జిల్లా అధ్యక్ష పదవికి ఎన్నికైన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముచ్చటగా మూడోసారి నాగర్కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ను ఎంపిక చేసింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్రీడా మైదానం ఏర్పాటుకు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నేతలు.





**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం వీరంరాజు పల్లి గ్రామ శివారులో గల 80 సర్వే నెంబర్ లో గల ఐదు ఎకరాల భూమిని క్రీడాకారుల కోరిక మేరకు క్రీడా మైదానం కొరకై ఒక కోటి 50 లక్షలతో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మంజూరు చేశారు. అందుకుగాను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, బుచ్చన్న, రామస్వామి గౌడ్, తాజా మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు మహమూద్, మల్లేష్, క్రీడాకారులు గంగపుత్ర నరసింహ, భాస్కర్, నారాయణ, మల్లేష్ గౌడ్, ఎల్లికంటి శ్రీనివాసులు, అంజి గౌడ్, శ్రావణ్, కృష్ణ, ప్రభు, పవన్, గణేష్, మొదలగున వారు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలతో దేవాలయ అర్చకులు మృతి



**కోడేరు, సూర్య :** మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయ అర్చకులు జె. ఎన్. శంకరయ్య(85) గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యల తో బాధపడుతూ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందారు. వారు అర్చకులుగా మాత్రమే కాకుండా గ్రామంలో మొట్ట మొదటిసారిగా ట్యూషన్స్ ఏర్పాటు చేసి కొన్ని వందల మంది కి విద్యా బుద్ధులు, క్రమశిక్షణ నేర్పి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. అలాంటి వ్యక్తి నేడు పరమపధించినందుకు ఆయన శిష్యులు ఎంతో శోక సంద్రంలో మునిగిపోయారు.

# మందుల ధరలు నియంత్రించి ప్రజలను కాపాడండి - టీ ఎంఎస్ ఆర్ యు




**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** మందుల ధరలను నియంత్రించి ప్రజలను కాపాడాలని తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటివ్స్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజు తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రిసెప్షన్ కమిటీ ఫార్మేషన్ మీటింగ్ సమావేశానికి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ శ్రీధర్ ,భాను ప్రకాష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజ్ భట్ ముఖ్య అతిథులుగా హాజరై జిల్లాలో మెడికల్ రిప్స్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలను చర్చించి ,మందుల కంపెనీలు కోట్లకు కోట్లు సంపాదిస్తున్నారని, కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వడం లేదని, పని గంటలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించకుండా ఇబ్బందుల గురి చేస్తున్నారని, పని భారం విపరీతంగా పెరిగి మానసిక శోభకు గురవుతున్నారని, కార్పొరేట్ శక్తులు మతోన్మాద శక్తులు కలిసి దేశ పాలకులుగా కొనసాగుతున్నారని, వారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 26 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేటు యాజమాన్య అనుకూల విధానాలను అమలు చేస్తూ కార్మికుల సమ్మెకు పోరాటహక్కులను నిరసన తెలిపే హక్కులను హరిస్తూ శ్రమ దోపిడి ఇంకా పెంచడానికి కార్పొరేట్ శక్తులు కార్మికులను దోచుకోవడానికి నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చారని, వీటిని ఈ దేశంలోని బడా పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులు ఆహ్వానిస్తున్నారంటే కార్మిక హక్కులను హరించి ,వారి సంపదలను పెంచి పోగు చేసుకోవడానికి లేబర్ కోడ్లు తెచ్చారని ,దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 26వ తేదీ జరిగే ఆందోళన పోరాటాల్లో మెడికల్ రిప్పు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. మహబూబ్నగర్ జిల్లాలో టీ ఎం ఎస్ ఆర్ యు తెలంగాణ మెడికల్ సేల్స్ రిప్లజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర ఆరో మహాసభలను వచ్చే సంవత్సరం 2026 మార్చిలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరుపబోతున్నామని దీనికి ప్రిపరేషన్ గా ఈరోజు జనరల్ బాడీ జరిపామని పట్టణంలోని డాక్టర్లు కెమిస్ట్ డ్రగ్గిస్టులు తోడ్పాటు అందించాలని వారు పిలుపునిచ్చారు. ఇందులో సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శోభన్ యాదవ్, రాఘవేందర్, భాను, ప్రకాష్ రమణా రెడ్డి, అమరేందర్, మాధవ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణ ను ఘనంగా సన్మానించిన మండల అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లాలో అన్ని ఎమ్మెల్యే స్థానాలను క్లీన్ షిప్ చేసిందని గుర్తు చేశారు. కార్యకర్తలకు కష్టమొస్తే వెంటనే స్పందించే తీరు ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గేకు సోనియా గాంధీకి రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే, ప్రజల మన్ననలు పొందే నాయకులను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎప్పుడైనా గుర్తించి పదవులు ఇచ్చి సత్కరిస్తుందన్నారు. గ్రామస్థాయిలో కార్యకర్త నుండి మొదలుకొని ఏఐసీసీ అధ్యక్షుడి వరకు ఇదే నియమం వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను, కార్యకర్తలకు మనోధైర్యాన్నిచ్చే నాయకుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అని తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా మూడోసారి నియామకమైనందున శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తే కాంగ్రెస్ పార్టీ తప్పక గుర్తిస్తుందని సూచించారు.

# ఆర్ఎన్ఆర్ క్వింటాకు రూ.2,815

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు ఆదివారం వరి ఆర్ఎన్ఆర్ సన్నరకం ధాన్యం8,540బస్తాలు రావడం జరిగింది.క్వింటాకు గరిష్టంగా రూ. 2,815ధర పలికినట్లు,క్వింటాకు కనిష్టంగా రూ. 1,801ధర లభించినట్లు,మధ్య రకానికి క్వింటాకు రూ. 2,791ధర పలికినట్లు,మొక్కజొన్న 6,104బస్తాల ధాన్యం రావడం జరిగింది.క్వింటాకు గరిష్టంగా రూ. 1,934ధర పలికినట్లు,క్వింటాకు కనిష్టంగా రూ. 1,808ధర లభించినట్లు మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.

---

# నిరుపేదలకు అండగా నిలిచింది కాంగ్రెస్ పార్టీ

**- ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలకు హాజరైన ఎమ్మెల్యే**



**గోపాలపేట సూర్య :** ఇందిరమ్మ కాలం నుంచి నేటి వరకు నిరుపేదలకు అండగా నిలిచి సొంతింటి కల నెరవేర్చిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి అన్నారు ఆదివారం గోపాలపేట మండలం లో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలకు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలతో సొంతింటి నిర్మాణాలు చేపట్టిందని నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి పక్క ఇల్లు నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే మేఘారెడ్డితెలిపారు



మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలు చేపట్టిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు గ్రామానికి చెందిన బి సి రెడ్డి కావాలి రాజు సింగిరెడ్డి మాధవి ఎండి హసీనా బేగం కేతావత్ దుద్య కేతావత్ గోపాల్ మూడవ మంగమ్మ బొందిలి సునీత మొత్తం ఎనిమిది మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే నూతన వస్త్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఇన్చార్జి సభ్యశీలా రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాడాల పర్వతాలు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు చారి రాజా వర్ధన్ గౌడ్ ఎల్లయ్య అంబురు నాయక్ తదితరులు ఉన్నారు.

# గ్రామాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ.



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఆదివారం ఇందిరమ్మ చీరల పంపిణీ చేయడం జరిగింది. మేడపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ దగ్గర కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తులసి రాజు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అదేవిధంగా బాలకృష్ణాపురం గ్రామంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ చీరలుసందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలకు అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇచ్చి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఏదుల మండలం చీరకపల్లి గ్రామంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరై లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు ఎన్నో ఏళ్ల నాటికల సొంత ఇంటి కల నేడు ఇందిరమ్మ రాజ్యంలో సహకారమైందని తెలిపారు ఏదుల మండలం అనంతపురం గ్రామానికి చెందిన రామచంద్రయ్య దంపతుల నూతన గృహప్రవేశానికి హాజరై నూతన వస్త్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్యాశీలా రెడ్డి రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడాల పర్వతాలు కాంగ్రెస్ నాయకులు మహిళలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి



**రాజోలి సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టంగా నిర్మించిన బడిన మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఆదివారం రాజోలి మండల కేంద్రం రైతు వేదిక లో పంపిణీ చేయడం జరిగిందిఈ సందర్బంగా రాజోలి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి. దస్తగిరి మాట్లాడుతూ మహిళలు ప్రతిఒక్కరికీ చీరలు అందేలా కృషి చేస్తామని తెలియజేసారు ఇందులో భాగంగా రాజోలి ఎంపీడీవో ఖాజా పంచాయితి సెక్రటరీ కృష్ణయ్య రాజోలి ఏఈఓ బిందు రాజోలి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులపాటి దస్తగిరి జిల్లా జనరల్ సెక్రటరీ హాసన్ఏపీఎంకోటేశ్వరి అకౌంటెంట్ కిరణ్ రాజోలి యూత్ ఉపాధ్యక్షులు అఖిల్ , సిపిఎం నాయకులు విజయ్ గారు , తుమ్మలపల్లె పవన్ కుమార్ ,చాంద్ బాషా , ఇందులో పాల్గొని మహిళలకు చీరల పంపిణీ చేయడం జరిగింది.

## ఘనంగా విగ్రహ ప్రతిష్ట

**రాజోలి సూర్య న్యూస్:** రాజోలి మండల కేంద్రంలో వెలసినటువంటి శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో ఆదివారం శ్రీ గణపతి శివ. నంది.నాగదేవతల విగ్రహాల ప్రతిష్టాపన చాలా వైభవంగా జరిగింది. ఆదివారం ఉదయం నుంచే విగ్రహాలకు ప్రత్యేక పూజలు జరిపించి నవగ్రహ కలశాధి పూజలు జరిపిన అనంతరం విగ్రహ ప్రతిష్టాపన చేశారు విగ్రహ ప్రతిష్ట అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం దేవాంగ కుల బాంధవుల సహాయ సహకారాలతో మరియు దాతల





సహాయ సహకారంతో నిర్వహించడం జరిగిందని ఆలయ నిర్వహకులు మరియు పూజారి సిద్ధ రమేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో శివమాల ధరించినటువంటి శివ స్వాములు మరియు గ్రామ ప్రజలు మహిళలు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డిసెంబర్ 4న మహబూబ్నగర్ 135వ దినోత్సవ వేడుకలు

**- మీరు మహబూబ్ అలీ ఖాన్ బహదూర్ ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రహీం**



**పాలమూరు సూర్య న్యూస్:** డిసెంబర్ 4న మహబూబ్నగర్ 135వ స్థాపన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నామని మీరు మహబూబ్ అలీ ఖాన్ బహదూర్ ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రహీం అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో మీరు మహబూబ్ అలీ బాద్షా షష్టం కమ్యూనిటీ హాల్లో ఏఐఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది అబ్దుల్ హాది అధ్యక్షతన నగరంలోని రాజకీయ, సామాజిక,మత పెద్దల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ 135 ఏళ్ల ప్రస్థానాన్ని, మహబూబ్ నగర స్థాపకుడు అసఫ్జాహు సిస్టం నవాబ్ మీర్ మహబూబ్ అలీ ఖాన్ సేవలను ప్రజలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వేడుకలను గంగా జమున తహజీబ్ సాంప్రదాయాన్ని కాపాడుతూ అద్భుతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా చారిత్రక నేపథ్యం కలిగిన నగరాలు పట్టణాల పేర్లను రాజకీయ స్వార్థం కుట్రతో మార్చాలని ప్రయత్నాలు చేయడం విచారకరమని ఆందోళన వ్యక్తం చేశారు. నగరాల అభివృద్ధి,చరిత్ర, గొప్పదనం, ప్రత్యేకతలు ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని, వాటిని పరిరక్షించేందుకు నైతిక బాధ్యత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పూర్వీకులు, పెద్దలు చేసిన సేవా కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసేందుకు ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు అన్వర్ పాషా, సీనియర్ జర్నలిస్టు మహమ్మద్ రఫీక్ పటేల్, సమద్ ఖాన్ మహమ్మద్ జాకీ మహమ్మద్ బషీర్ మీరు సోయబ్ అలీ మహమ్మద్ సలీం అబ్దుల్లా సుని మహమ్మద్ జహంగీర్ భాషా ఖాద్రి మహమ్మద్ అయుం మహమ్మద్ ఇలియాస్ ముజాహిద్ పాల్గొన్నారు.

## ఘనంగా గ్యార్ వి వేడుకలు

**- పాల్గొన్న నూతన డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్**



**పాలమూరు సూర్య న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఐఎన్టీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా గ్యార్వి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఫాతేహాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నూతన డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అటో యూనియన్ ఆధ్వర్యంలో కులమతాలకతీతంగా పండుగలు నిర్వహిస్తుండడం అభినందనీయమని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ ను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బెక్కరి మధుసూదన్ రెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాములుయాదవ్, రాంమోహన్, నాయకులు హాష్మి, ఖాదర్, రాజు, రాములు, నాగరాజు, సంతోష్, మనోహర్, శ్రీకాంత్, అంజనేయులు, లింగం, రాజు పాల్గొన్నారు.

# డ్రా పద్ధతి ద్వారా మహిళా వార్డు రిజర్వేషన్లు ఖరారు



**మల్దకల్ సూర్య న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా లాటరీ పద్ధతిలో రిజర్వేషన్లు ఖరారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీఓ, నేపథ్యంలో మల్దకల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ వార్డుల రిజర్వేషన్ల కోసం డ్రా ప్రక్రియను ఆదివారం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని 25 గ్రామ పంచాయతీలకు చెందిన ఎస్సి, ఎస్టి, బీసీ మహిళ వార్డు స్థానాలను పారదర్శకంగా లాటరీ (డ్రా) ద్వారా ఖరారు చేశారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీలకు సంబంధించి 242 వార్డులు, కలవు ఈ వార్డులలో లకిడిప్ పద్ధతి ప్రకారం 106 మహిళ రిజర్వేషన్లు కాగా 53 అన్ రిజర్వు (జనరల్), బీసీ 33, ఎస్సీ 15, ఎస్టి 6 కేటగిరీలుగా కేటాయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాశ్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ తిరుపతిరెడ్డి, టైపిస్ట్ రెహమాన్, మాజీ ఉపసర్పంచ్ వీరేశ్ గౌడు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ఆయా గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామల అభివృదే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలీ - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి**





**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** గ్రామాల అభివృద్ధి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు ఆదివారం మండల కేంద్రంలో రూ 25 లక్షల నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు అదేవిధంగా ఎమ్మెల్యే రూ 20 లక్షల నిధులతో ఏర్పాటుచేసిన లైట్లు ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ వచ్చే స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో గెలుపొందడం ఖాయం అని ఆయన అన్నారు.రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, మహిళ లకు ఉచిత బస్సు ఋణ మాఫీ, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ వంటి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ ని గెలిపిస్తయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి సుధాకర్ రెడ్డి వెంకటేష్ శ్రీనివాస్ గౌడ్ జహంగీర్ శేఖర్ ప్రతాప్ సోలోమోను సాగర్ జయరాజ్ గూడూర్ శేఖర్ దామోదర్ బాలవర్ధన్ చాకలి అశోక్ చాకలి బాలరాజ్ ఎండి గౌస్ ప్రవీణ్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయిబాబా చూపిన సేవ ధర్మ మార్గం ను ఆచరించాలి

**- ఇంచార్జి ఎంపీడీవో లక్ష్మీ నర్సిములు**



**చిన్నచితకుంట సూర్య న్యూస్ :** సత్య సాయి బాబా చూపిన సేవ, ధర్మ మార్గన్నీ ఆచరించాలని చిన్నచింతకుంట ఇన్చార్జి ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం లో నిర్వహించిన శ్రీ సత్య సాయి బాబా శత జయంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఇంచార్జి ఎంపీడీవో నరసింహులు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మానవ సేవే పరమావదిగా సేవా కార్యక్రమాలు చేపట్టి విశిష్ట స్థానం సంపాదించారని అన్నారు. ప్రేమ, ఆధ్యాత్మిక బోధనలతో భక్తుల హృదయాల్లో నిలిచారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మద్దిలేటి ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళ అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి
## అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**చారకొండ, సూర్య న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి కృషి చేస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం ఇందిరా మహిళా శక్తి చేర్యాలను ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు వంటగ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్, తదితర పథకాలు ప్రవేశపెట్టి ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. రానున్న మూడు సంవత్సరాలలో మహిళల అభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెట్టి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తుందని అన్నారు. మహిళలకు ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా మూడవసారి డిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. అంతకుముందు అపర భద్రాదిగా పేరుగాంచిన శిరసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఎమ్మెల్యే డాక్టర్ సిక్కులు వంశీకృష్ణకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రాజేశ్వరి, తహసిల్దార్ ఉమా, ఎంపీడీవో శంకర్ నాయక్, మహిళ సమైక్య అధ్యక్షురాలు సత్తెమ్మ, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జమ్మికింది బాలరాం గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి మహేందర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నాని జైపాల్, మాజీ ఎంపీటీసీలు గ్యరా లక్ష్మణ్, నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ గణేష్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ గోరేటి శివ, కేశముని శంకర్ గౌడ్, గజ్జ కొండలయ్య గౌడ్, సురేందర్ రెడ్డి, పగడాల వెంకటయ్య, కందికంటి సీనయ్య గౌడ్ రామకృష్ణ గౌడ్, పడాల శంకర్, మహిళా సంఘం మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### చారకొండ లో హాస్టల్ విద్యార్థుల వనభోజనం





**చారకొండ : సూర్య న్యూస్ :** చారకొండ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ఆదివారం సంక్షేమ అధికారి బాలరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు వనభోజన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చెట్ల కిందకు చేరుకొని ఆట, పాటలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం సామూహిక వనభోజనం చేశారు. మన మహోత్సవంలో విద్యార్థులు ఆనందంగా గడిపారు.

### గ్యాస్ వినియోగదారులు ఈ - కేవైసీ చేయించుకోండి



**మహమ్మదాబాద్ సూర్య న్యూస్ :** హెచ్.పీ గ్యాస్ వినియోగదారులు ఈ - కేవైసీ చేయించుకోవాలని హెచ్.పీ గ్యాస్ ప్రోపరేటర్ నెహ్రూ నాయక్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గల హెచ్.పీ గ్యాస్ వినియోగదారులందరూ ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ నెల 30 వ, తేదీ లోపు ఈ - కేవైసీ చేయించుకోవాలని కోరారు, ఈ - కేవైసీ చేయించుకోకుంటే డిసెంబర్ ఒకటో తేదీ నుంచి గ్యాస్ పై సబ్సిడీ నిలిపివేస్తున్నారని తెలిపారు, మహ్మదాబాద్ మండల కేంద్రంలోని మా గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో లేదా మా గ్యాస్ డెలివరీ బాయ్ వద్ద వద్ద, ఈ - కేవైసీ చేయించుకోగలరని తెలిపారు.

### డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజును సన్మానించిన మల్లేష్ యాదవ్



**పాలమూరు సూర్య న్యూస్:** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకమైన సంజీవ్ ముదిరాజును బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద గొల్ల మల్లేష్ యాదవ్ శాలువా కప్పి , శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ, బీసీల ముద్దుబిడ్డగా గుర్తింపు పొందిన సంజీవ్ ముదిరాజుకు డిసిసి అధ్యక్షులుగా అవకాశం ఇవ్వడం సంతోషకరమని తెలిపారు.

## "45'వ సారి "ఓంపాజిటివ్" రక్తదానం" చేసిన "సహాయ ఫౌండేషన్" వ్యవస్థాపక అధ్యక్షులు "డాక్టర్.టంకరి శివప్రసాద్ యాదవ్"



**పాలమూరు సూర్య న్యూస్:** సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ టంకరి శివప్రసాద్ యాదవ్ 45వ సారి "ఓ "పాజిటివ్ రక్త దానం చేశారు. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామానికి చెందిన జోగు అనిల్ అనే యువకుడికి యాక్సిడెంట్ కావడంతో అతనికి రెండు కాళ్ళు విరగడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు హైదరాబాదులోని "నిమ్స్ ఆసుపత్రిలో" చేర్పించగా పేషంట్ కి సర్జరీ చేసేందుకు "ఓంపాజిటివ్" రక్తం అవసరం పడుతుందని వైద్యులు సూచించారు. బాధిత వ్యక్తి కుటుంబ సభ్యులు జోగు నరసింహ ఆదివారం "రామచంద్రపూర్" గ్రామానికి చెందిన "సహాయ ఫౌండేషన్" వ్యవస్థాపక అధ్యక్షులు "డాక్టర్.టంకరి శివప్రసాద్ యాదవ్" కి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి వచ్చి "ఓంపాజిటివ్" రక్తదానం చేశారు. రక్తదానం చేసి అనిల్ ప్రాణాలు కాపాడినందుకు కుటుంబ ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా "శివప్రసాద్ యాదవ్" మాట్లాడుతూ భవిష్యత్తులోను తమ వంతు బాధ్యతగా సమాజానికి ఉపయోగపడే సేవ కార్యక్రమాలు, సహకారాలు అందించడంలో ముందుంటానన్నారు.

## మహిళా అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కృషి
## ఎమ్మెల్యే కుచుకుల రాజేష్ రెడ్డి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** రాష్ట్రంలో మహిళల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డా. కూచు కుల్ల రాజేష్ రెడ్డి అన్నారు తెలకపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు రైతులకు సంక్షేమ పథకాల ద్వారా పెద్దపీట వేస్తుందని వివరించారు, అనంతరం ఎమ్మెల్యే మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో తరుణ్ ఉప తాసిల్దార్ పట్టాభి అధికారులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రమణ రావు వెస్ట్ చైర్మన్ జి జంగయ్య మాజీ ఎంపీపీ బండ పర్వతాలు సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య కాంగ్రెస్ మహిళా నాయకురాలు మామిళ్ళపల్లి శారద మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ కావేరి కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచి గ గౌరెడ్డిపల్లి సూర్య బాల గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ గౌడ్ కాంగ్రెస్ యువ నాయకులు రాజు కిరణ్ మల్లేష్ గౌడ్ మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంజీవ్ ముదిరాజ్ ను సన్మానించిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు



**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడుగా నియమితులైన సంజీవ్ ముదిరాజ్ ను ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫోరం నాయకులు ఆదివారం ఆయన స్వగృహంలో కలిసి శాలువాలు, పూల దండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షుడు రాజసింహుడు మాట్లాడుతూ, జిల్లాలో కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా చూస్తూ, పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తూ, మున్ముందు మరిన్ని పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నారాయణ, అంజన్న, బిహెచ్ కుమార్, బొక్క నర్సింహులు, బుచ్చన్న, రియాజొద్దీన్, చక్రధర్, వెంకటయ్య, ఉదయ్ కుమార్, బషీరోద్దిన్ పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ లు వెంటనే రద్దు చేయాలి
## సిఐటియు జిల్లా అధ్యక్షులు
## బి. ఆంజనేయులు




**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తెచ్చి నవంబర్ 21 నుంచి అమలు చేయటానికి పూనుకున్నదని ఇది కార్మిక వర్గంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు స్వాతంత్రం రాకముందు నుండి ఎన్నో త్యాగాలు చేసి ఎనిమిది గంటల పని దినం కోసం సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు లాంటివి పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాయటానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైంది కాదన్నారు. నాటి నుండి నేటి వరకు కార్మిక హక్కుల కు భంగం కలిగించే చర్యలు ఏ పాలకులు కూడా చేయలేదని ఈరోజు మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం మెడపై కత్తి మోపి కార్పొరేట్ శక్తులకు లాభం చేయటానికి పూనుకున్నదని ఆంజనేయులు కేంద్రంపై మండిపడ్డారు. దేశంలో సంపద సృష్టిస్తున్నది నూటికి 90 శాతం ఉన్న అసంఘటిత రంగ కార్మికులేనని తెలిపారు. లేబర్ కోడ్ ల వల్ల దేశ సంపద పెరుగుతుందని, 2047 నాటికి ప్రపంచ దేశాలలో కెల్లా అత్యంత సంపద కలిగిన దేశంగా అవతరిస్తుందని మోడీ తప్పుడు మాటలు చెబుతున్నారని, లేబర్ కోడ్ ల వల్ల కార్మికులు ఉన్న హక్కులు కోల్పోయి కాంట్రాక్టు వ్యవస్థ మరింత బలపడుతుందని అన్నారు. 300 కంటే తక్కువ కార్మికులు ఉన్న పరిశ్రమలలో కార్మికులను తొలగించిన లే ఆఫ్ లు ప్రకటించిన ఎవరిని అడిగే పరిస్థితి ఉండదని, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు లాంటివి లేకుండా అభద్రత లోకి కార్మిక వర్గం నెట్టబడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లను రద్దు చేసేవరకు పోరాటం కొనసాగిస్తామని ఆంజనేయులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బాల్ రెడ్డి, బాలయ్య, శ్రీనివాసులు, చింత ఆంజనేయులు, ఏపీ. మల్లయ్య, యాదయ్య, చంద్రయ్య, బీరయ్య, నరేష్, కృష్ణ, బాలస్వామి, మల్లేష్, బీసీ సంఘం నాయకులు పెద్ద యాదవ్, అంజయ్య గౌడ్, సామాజిక ఉద్యమ నాయకులు సుధాకర్ పాల్గొని మద్దతు ప్రకటించారు.

## ఒలింపిక్స్‌లో క్రీడాకారులు పతకాలు సాధించాలి..
### అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. స్వాములు



**కల్వకుర్తి సూర్య న్యూస్:** భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఒలింపిక్స్‌లో క్రీడాకారులు పతకాలు సాధించాలని అథ్లెటిక్స్ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోల పోగుల స్వాములు అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం జిల్లాస్థాయి కంట్రీ క్రాస్ అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించారు. పోటీలలో జిల్లాలోని 27 మండలాల నుండి సుమారు 150 మంది బాలురు, బాలికలు 2కి.మీ., 4కి.మీ., 6కి.మీ., 8కి.మీ., 10కి.మీ. విభాగాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బంగారు, వెండి, కాంస్య పతకాలతో పాటు ప్రశంసాపత్రాలను స్వాములు అందజేశారు. జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులు వచ్చే జనవరి 4న హైదరాబాద్‌లోని జి.ఎం.సి. బాలయోగి మెయిన్ అథ్లెటిక్స్ స్టేడియంలో జరగబోయే 11వ తెలంగాణ స్టేట్ క్రాస్ కంట్రీ చాంపియన్‌షిప్ లో పాల్గొంటారని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో బిక్షపతి యాదవ్, పిడి ప్రసాద్, కోచ్, డైరెక్టర్లు మల్లేశ్, జ్యోతి, అరుణ, జాఫర్, జాన్సీ శ్రీనివాస్, చంద్రశేఖర్, భీమయ్య తదితరులు ఉన్నారు.

## 24 గంటలు పాటు నీటి సరఫరా నిలిపివేత

**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** నేటి సాయంత్రం 6:00 గంటల నుండి రేపు సాయంత్రం 6:00 గంటల వరకు మొత్తం 24 గంటలు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుంది జరుగుతుందని మిషన్ భగీరథ అధికారులు ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. క్రిస్టియన్ పల్లీ దగ్గర 1200ఎంఎం పైపులైన్ నేషనల్ హైవే రోడ్డు విస్తరణ లో భాగంగా మార్చడం జరుగుతుంది అని,అందువలన ఇట్టి పని పూర్తి కావడానికి సుమారు 24 గంటలు నీటి సరపరా ఆపివేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కారణంగా రాంరెడ్డి గూడెం నీటి శుద్దకరణ ప్లాంట్ నుండి వెళ్ళే మహబూబ్ నగర్ పుర పాలకకు పాక్షికంగా, మన్యంకొండ నీటి శుద్దకరణ ప్లాంట్ నుండి వెల్లె మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాలోని 258 గ్రామాలకు, నారాయణపేట, మక్తల్ మరియు దేవరకద్ర పురపాలకలుకి పూర్తిగా నీటి సరఫరాలో అంతరాయము కలుగుతుందన్నారు. కావున ప్రజలందరూ సహకరించగలరని కోరారు.

## లింగమయ్య గుడికి భూమి పూజ



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని గట్టు రాయిపా కుల గ్రామంలో ఆదివారం తగిలి వంశం వారు లింగమయ్య దేవుడి గుడికి భూమి పూజ నిర్వహించారు, శిథిలావస్థలో ఉన్న లింగమయ్య గుడిని తొలగించి అక్కడే తిరిగి నూతన గుడి నిర్మాణానికి పూజ చేశారు, కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తగిలి శ్రీనివాసులు రామచంద్రం లింగయ్య లక్ష్మయ్య రమేష్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు 100 రగ్గుల పంపిణీ



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ సత్యసాయి బాబా జన్మదిన%శీ% సందర్భంగా సేవా సమితి వారు ఇచ్చిన రగ్గులను బోయపల్లి మరియు ధర్మాపూర్ మహబూబ్ నగర్ మండలం లో గల హాస్టల్ పిల్లలకు అందించడం జరిగింది. అలాగే అక్కడ స్టోర్ రూమ్, మెనూ, వంట గది పరిశీలించడం జరిగింది అక్కడ పిల్లలతో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో చదువు పై కొత్త విషయాలు తెలుసుకొని ఉత్తీర్ణత శాతం పెంచు కోవాలని చెప్పడం జరిగింది.

## మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

### ఎంపీడీఓ ధనుంజయ్ గౌడ



**కోయిల్ కొండ సూర్య న్యూస్ :** మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీడీఓ ధనుంజయ్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాలలోని మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలకు అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కోయిలకొండ మండలంలో 12,000 లకు పైగా చీరలు అందుబాటులో ఉన్నాయని మహిళా సంఘాలలో పనిచేస్తున్న ప్రతి మహిళకు ఈ ఇందిరమ్మ చీరలు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్, కాంగ్రెస్ నాయకులు సత్యపాల్ రెడ్డి, రవి నాయక్, పవన్ కుమార్ గౌడ్, జగన్ గౌడ్, బండి యాదవ్ కుమార్, నర్సిములు, రామస్వామి, నాగరాజు, యూనుస్ ఆలీ, హాసన్ చౌస్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

### - ఉప్పునుంతలలో చీరల పంపిణీ లో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటికి కోటి మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ఇందిరమ్మ మహిళా శక్తి పథకాన్ని అంకితభావంతో అమలు చేస్తున్నారని తెలిపారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రేమ, గౌరవానికి ప్రతీకగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు చీరలు అందజేస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి అర్హ మహిళకు చీరలు అందించడమే కాకుండా, మహిళా సంఘాల్లో లేని వారికి కూడా పంపిణీ జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పేదల అభ్యున్నతే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాలను వివరించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంపు, కొత్త రేషన్ కార్డుల మంజూరుతో పాటు తెలంగాణలో మాత్రమే సన్నం బియ్యం పంపిణీ వంటి పథకాలు ప్రజలకు పెద్ద మేలు చేస్తున్నాయని చెప్పారు.పేదల స్వంత ఇంటికల సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రారంభమైందని, నియోజకవర్గంలో గృహనిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు డీఆర్డీపీవో రాజేశ్వరి, ఏపిఎం బాలచందర్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు లలితమ్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట ఆనంతరెడ్డి, మామిళ్లపల్లి దేవస్థానం చైర్మన్ వేముల నరసింహారావు, మాజీ ఎంపీపీ అరుణా నరసింహారెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ జగపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు మద్ది తిరుపతయ్య గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మొదమోని భాస్కర్, మాజీ సర్పంచ్ ఇంద్రరెడ్డి, ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ సభ్యుడు లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలి...

### - స్థానిక ఎమ్మెల్యే విజయుడు.





**ఉండవెల్లి సూర్య న్యూస్ :** రైతులకు ఇబ్బంది లేకుండా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. ఆదివారం అల్లంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన గిట్టుబాటు ధర ప్రకారం కొనుగోలు చేయాలని వారి అధికారులకు సూచించారు. మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కొనుగోలు చేపడుతున్నట్లు మార్క్ ఫైడ్ డిఎం. చంద్రమౌళి మాట్లాడుతూ.14% తేమ ఉన్న మొక్కజొన్నలు మాత్రమే కొనుగోలు చేస్తారని. కౌలు రైతులకు కూడా కొనుగోలు చేస్తున్నట్లు. గ్రామ విస్తరణ అధికారి ద్వారా పర్మిషన్ తీసుకొని కౌలు రైతు అకౌంట్లోనే డబ్బులు జమ అయ్యేందుకు మార్గదర్శకాలు రూపొందించినట్లు వారు తెలిపారు. కౌలు రైతులు ఎవరు దిగులు పడకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన నా కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డి ఎం పుష్పతమ్మ. పిఎసిఎస్ చైర్మన్ గజేంద్ర రెడ్డి మార్కెటింగ్ కార్యదర్శులు ఎల్ల స్వామి నరసింహ. మార్కెట్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## నూతన డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ కు ఘన సన్మానం



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన సంజీవ్ ముదిరాజ్ ను ఆదివారం ఆయన నివాసంలో పలువురు ఘనంగా సన్మానం చేశారు. శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సిజే బెనహర్, నాయకులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, అజ్మత్ అలీ, బండి మల్లేష్.. ఏర్పుల నాగరాజు, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు. డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ జిల్లా కేంద్రంలో మహానీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీఎన్జీవో మాజీ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రెడ్డి ని ఆయన నివాసంలో నూతన డీసీసీ అధ్యక్షుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ ను ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, బెనహర్, మధుసూదన్ రెడ్డి, గట్టు వెంకటరెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక దర్శనంలో శ్రీవారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేసినట్టు తెలిపారు. కల్వకుర్తి ప్రాంత ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట ఆయన సోదరుడు వెంకట్ రెడ్డి, డాక్టర్ సురభి వెంకటేశ్వరరావు, సురేందర్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757